# "నేను దొంగను కాను"

—టి. సుబ్రహ్మణ్యం

"సైలెంట్... సైలెంట్... గట్టిగా టేబులు తట్టింది" టీచరమ్మ. స్కూలంతా ఒక్కసారి నిశ్శబ్దమావరించింది 'ఏ గోపీ పద్యం చెప్పరా?' అంది టీచరమ్మ కళ్లె ఎత్తుకొని గోపీ పద్యం చెప్పున్నాడు. నారాయణవచ్చి నిలబడినాడప్పుడే, నారాయణ్ణి చూచి "ఏరా? యింత ఆలస్యంగానా వచ్చేది?" అని మండి పడింది.

"మా ఇంట్లో! మా అమ్మ జబ్బు పడ్డది. అందుకే డాక్టరు దగ్గరకెళ్ళి, గోళీలు తెచ్చియిచ్చేలోగా ఆలస్యమయింది" అన్నాడు నారాయణ జాలి ఉట్టిపడే ముఖం దాల్చి.

"ఆ మూలకెళ్ళి గోడ కుర్చీ వెయ్యి. ప్రతిరోజూ ఆలస్యంగానే వస్తున్నావు". అంది టీచరమ్మ అన్నిరోజుల కోపం దాల్చి. నారాయణ, గోడకుర్చీలో ఉన్నాడు "అయ్యో! పాపం! దువ్వుకోని తల చినిగిపోయిన చొక్కా!" జాలిగా తనలో తనే అనుకుంది టీచరమ్మ ఎదురుగా గోడ కుర్చీలో వున్న నారాయణ్ణి చూసి.

"కూర్చోరా! క్లాసులో..." అనేసింది తిరిగి టీచరమ్మ. నారాయణ కూర్చొని పాఠం వింటున్నాడు. బడి వదిలేశారు కొంతసేపటికి వెంటనే బడి నుండి బయలుదేరుతు నారాయణ యింటికి.

టీచరమ్మ వచ్చేదారిలోనే నారాయణ యిల్లుకూడాను. నారాయణ్ణి బొమ్మల కొట్టుదగ్గర నిలబడ ఉండుట అప్పుడప్పుడు చూస్తుండేది. "ఎందుకబ్బా! ఇక్కడ నిలబడి ఉంటాడు" అని నారాయణ్ణి కారణం అడగాలనుకునేది ఎన్నోమార్లు కానీ, అడగ లేక పోయేది ప్రతిరోజు బస్సు స్టాప్‌దగ్గర నిలబడినపుడు నారాయణ్ణి చూస్తూ! తిరిగి బస్సు రాగానే బస్సెక్కి, స్కూలుకు వచ్చేసేది టీచరమ్మ రోజూ...

రోజూ కొట్టుదగ్గర నిలబడిఉంటాడు నారాయణ. మరల బడికి ఆలస్యంగా ఎందుకొస్తాడో?... తెలియక పోయేది. "ఎందుకురా? ఆలస్యంగా వస్తున్నావు!" అంటే! ఏదో ఒక కారణం చెప్పి కొంతసేపు గోడుకుర్చీ వేసి, కూర్చుంటున్నాడు. నారాయణ తీరుచూస్తుంటే టీచరమ్మకు వింతగా తోస్తుండేది.

మరుసటిరోజు ఆలస్యంగా వచ్చాడు బడికి నారాయణ. "ఏరా ఆలస్యంగా వస్తున్నావు?" అని కోపంగా బెత్తం తీసుకొని కొట్టబోయింది. టీచరమ్మ. కానీ, ఎందుకో ఎత్తిన బెత్తం కిందకు దించేసింది కొట్టలేక జాలిచూపులని. ఎవరైనా అంతే, నారాయణ్ని చూసినపుడు కొట్టలేక పోయేవాళ్లేమో?

"మా నాన్న ఇంటినుండి వెళ్ళి నెలరోజులయింది టీచరమ్మ ఇంతవరకు యింటికి రాలేదు? మాకు చాలా కష్టంగా ఉంది"? అంటుంటే ఎంతో బాధ పడిపోయేది టీచరమ్మ లోపలనే బాధ పడేదిగానీ, తిరిగి ఏ సహాయం చేయలేకపోయేది.

నారాయణ ప్రతిరోజు బొమ్మల కొట్టు దగ్గర నిలబడితే. "ఏ! రౌడీ మాదిరిగా నిలబడిచస్తావేరా? అప్లాట్" ఫాంమీదికి పోకూడదూ... ఇక్కడేమి చేస్తావు? ఏదైనా దొంగలించుకోవు చూస్తున్నావా? పోరా! తింటుంటే కూడ చూస్తుంటావు. నీ పాపిష్టి కళ్ళతో చూస్తే: దిష్టి తగలపోతాయేమో..." అని తరిమివేసేవాళ్ళు కొట్టు మనుషులు

"దొంగలముఠా వాడురా? వీడు. తరముండిరా?" "ఏ ఎప్పుడూయిక్కడే ఎందుకు నిలబడి చస్తావురా?" అంటున్న వాళ్ళు మరికొందరు.

"కాదండీ!" నేను దొంగనుకాను!" రౌడీ, కూడ కాను. ఆ గాం...ధీ... తాతబొమ్మకోసం నిలబడి ఉన్నాను." అని అనుకునేవాడు లోపలనే నారాయణ.

బొమ్మలమీద ఉన్న దూళితుడుస్తున్నాడు కొట్టుమనిషి ఇంతలో తాతబొమ్మ నారాయణకు కనబడలేదు. రోజూ తాతబొమ్మ కనపడువరకు నిలబడి, దండంపెట్టుకొని తిరిగివెళ్ళేవాడు బడికి దూళితట్టి బొమ్మవైపు తిప్పివుంచుతు కొట్టుమనిషి. తాతబొమ్మ కనపడగానే, దండంపెట్టుకొని వెళ్లేడు బడికి.

గాంధీతాతకు ప్రతిరోజుదండంపెట్టి వెళ్ళేవాడు! అందుకొరకే, అలస్యంగా బడికిపోతుంటాడు నారాయణ.

కొట్టులదగ్గర నిలబడినపుడు నారాయణ్ణి కొందరు కట్టెతీసుకొని కొట్టితరిమేవారు. ఏడ్చుకుంటూ... "తాత కొట్టి పిచ్చాడుగదూ"? అని తనలో తను సమర్థించుకొనేవాడు నారాయణ.

[తరువాయి 18వ పుటలో]

[7వ పుట నుండి]

ఎందుకో పాపం! తాతఅంటే నారాయణకి పంచప్రాణాలు. ఖద్దరుబట్ట మొలవరకు ధరించి, చేతులెత్తి ప్రజలకు నమస్కరిస్తున్న బోసినోటి తాత బొమ్మను చూచి తానెంతో, సంతోష పడేవాడు

ఈ విషయం ఎవ్వరికి తెలియదు. ఆలస్యంగా వచ్చే నారాయణలో ఏదో ఒక కారణ దాగి వుంటుందని మాత్రం టీచరమ్మ అనుకుంటుండేది అప్పుడప్పుడు

బస్సుకోసం నిలబడి ఉండగా రోజు టీచరమ్మ ఇంతలో ఏదో వస్తువుగుర్తుకు రాగా ఎదురుగా వున్న కొట్టుదగ్గర నిలబడింది రెండు నిముషాలు గడిచిందో, లేదో గాని యింతలో తొందరగా వచ్చి నారాయణ నిలబడ్డాడు. నారాయణ్ణి టీచరమ్మ చూసింది కానీ నారాయణ టీచరమ్మను గమనించలేదు.

నారాయణ నిలబడి నిముషమయిందో! లేదో గానీ, గాంధీతాత బొమ్మకు దండం పెట్టి వేగంగావెళ్ళి పోయాడు. అక్కడ నుండి తాత బొమ్మకు దండం పెట్టింది మాత్రం బాగా చూసింది టీచరమ్మ మూసి తనలో తానే సంతోషపడింది. "తప్పక నారాయణ అభివృద్ధిలోకి వస్తాడని." అనుకుంది. ఆలస్యంగా వస్తున్నప్పుడల్లా నారాయణ్ణి శిక్షించినందులకు బాధపడింది కూడాను ఇంకెప్పుడూ శిక్షించను అని అనుకుంది మనస్సులోనే.

ఆ రోజు మబ్బులు కమ్ముకుంటున్నాయి. వర్షపు చినుకులు పడుతుంది అప్పుడొకటి అప్పుడొకటి. నారాయణ కొట్టుదగ్గర పోతున్నాడు. మధ్యలోనే వర్షం హోరున కురుస్తూ! నిమిష నిమిషానికి, ఉధృతమౌతోంది వర్షం, ప్రక్కనఉన్న కొట్టును చూస్తూనే ఉన్నాడు నారాయణ గాలివానతో కూడి హోరున కురుస్తోంది వర్షానికి నారాయణ బాగా తడిసిపోయాడు. ఐదు నిముషాలు గడిచింది మళ్ళీ నారాయణ చొక్కా పిండుకున్నాడు వొళ్ళు తుడుచుకున్నాడు. తలబత్తుకున్నాడు. చలికి వణుకుతున్నాడు. తడిసిన చొక్కాని చేతిలో వుంచుకొని. ప్రక్కన పెద్దమర్రి చెట్టు ప్రక్కన నిలబడ్డాడు

ఎంత సేపటికీ కొట్టు మనిషి మూసేసి వెళ్ళిపోతున్నాడు తాత కనపడలేదు. దుఃఖము ఆగలేదు నారాయణకి "తాత, నామీద కోపం వచ్చిందేమో?" అనుకున్నాడు తనలోనే! ఇంతలో వర్షం కొంచం కొంచం, నిలవసాగింది

తడిసిన చొక్కా మరిగి పిడుస్తున్నాడు పిండి చొక్కాయుని భుజంపైన వేసుకొని నడిపోతున్నాడు మెల్లగా. ఆరోజు బడి కొండ పోవాలని పించలేదేమో! మరి ఎందుకు నిలిచిపోయాడో...

వర్షం బాగాపడింది. ఎల్ల చిన్న చిన్న కాలువ నీళ్ళన్నీ చేరి, పెద్ద కాలువలో కలిసి వేగంగా పారుతున్నాయి కాలువను చూస్తూనే అలాగే నిలబడ్డాడు కొంచెసేపు ఇంతలో ఒక కాగితపు ముక్క వచ్చి ఆగింది దాన్ని అలా చూస్తూనే "తాత!" అని గట్టిగా అరచివెళ్ళాడు కాలువదగ్గరకు. చిన్న కఱతో, ఆ తాత కాగితాన్ని చేతికి తీసుకున్నాడు బురద అంతా నిండియున్న. గాంధీతాత బొమ్మను తన చొక్కాతో మెల్లగా తుడిచాడు. శుభ్రంగా తుడిచి కళ్ళకద్దుకున్నాడు. తాత బొమ్మను తీసుకొని ఇంటికెళ్ళాడు పరుగులుతీస్తూ!

తాత కాగితాన్ని పొయ్యిగూటి దగ్గర ఉంచాడు. కాగితం బాగా ఆరింది. అరిన ఆ తాత బొమ్మనుచూచి ఎంతో సంతోషపడి "తాతా! మా ఇంటికొచ్చేశావు" అనుకున్నాడు. గట్టిగా నారాయణ.

గోడకు తాతబొమ్మను జాగ్రత్తగా అంటించాడు. తాతకు పువ్వులుంచి దండం పెట్టాడు నారాయణ, ఎక్కడలేని సంతోషం నా రోజు తెచ్చిపెట్టుకున్న ముఖంతో.

బడికెళ్లాడు నారాయణ ఎంతో కంటే ముందుగా, నా రోజు. "నిన్నటి రోజు తాత మా ఇంటికొచ్చాడు. కాపున బడికి రాలేకపోయాను కావున సెలవు ఇవ్వాలి టీచరమ్మ!" అని టేబులుపైన సెలవు చీటి ఉంచి ఎదురుగా ఉన్న నారాయణ కళ్ళలోకి విచిత్రంగా, వింతగా కొత్తగా, ఆశతో చూడసాగింది టీచరమ్మ. ★

---

## ప్రకటన

మ॥రా॥శ్రీ॥ బనగానపల్లె డి॥ము॥ కోర్టులో

I A. No. 306 of 1971

O. S. No. 50 of 1970

పి. పుల్లయ్య ...పిటీషనర్

కలువల వెంకటసుబ్బయ్య

... రెస్పాండెంట్

అర్జీదారు ఫైనల్ డిక్రీ కోరి అర్జి దాఖలు చేసియున్నాడు. రెస్పాండెంటు 31-1-72 న పై కోర్టులో పగలు 10 గంటలకు హాజరై ఆక్షేపణలున్న తెలుపుకోవచ్చును. లేనిచో పరోక్షముందు తీర్మానించబడును.

వై. రామమోహనరెడ్డి

అడ్వొకేటు